రైతుల సమస్యలు పరిష్కరించేందుకు కృషి

- నారాయణపేట ఎమ్మెల్యే పర్ణికా రెడ్డి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే పర్ణికారెడ్డి

నారాయణపేట టౌన్, సెప్టెంబర్ 9: రైతులగ సమస్యలపై భారతీయ కిసాన్ సంఘ్ నిరంతరం పోరాటం చేస్తూ, ఆ సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తుందని ఎమ్మెల్యే పర్ణికా రెడ్డి పేర్కొన్నారు. సోమవారం బలరాముని జయంతి సందర్భంగా పట్టణంలోని సత్యనారాయణ చౌరస్తా వద్ద బీకేఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రైతులకు అండగా ఉంటూ వారి శ్రేయస్సుకు పాటుపడాలని కోరారు. అంతకుముందు బలరాముని చిత్రపటానికి పూలమాల వేసి పూజలు చేశారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వేణుగోపాల్, బీకేఎస్ జోనల్ కార్యదర్శి వెంకోబా, జిల్లా కార్యదర్శి అనంతరెడ్డి, ఉపాధ్యక్షులు బాలప్ప, రంగా రెడ్డి, విద్యుత్ శాఖ ఎస్ఈ ప్రభాకరరావు తదితరులు పాల్గొన్నారు.

వీరభద్రస్వామి ఉత్సవాల్లో..

ధన్వాడ, సెప్టెంబర్ 9: మండల కేంద్రంలోని లక్ష్మీగడ్డ వీధిలో లింగాయత్, లింగ బలిజ సంఘం ఆధ్వర్యంలో సోమవారం భద్రకాళి సమేత వీరభద్రస్వామి పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో మఠం చంద్రశేఖరస్వామి ఆధ్వర్యంలో మహిళలు సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. ఎమ్మెల్యే పర్ణికా రెడ్డిపాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు.

గణనాథుడికి ప్రత్యేక పూజలు..

మరికల్, సెప్టెంబర్ 9: మండల కేంద్రంలో కొలువుదీరిన గణనాథులకు పేట ఎమ్మెల్యే పర్ణికా రెడ్డిసోమవారం రాత్రి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, మండపాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదులు సత్వరమే పరిష్కరించాలి

- ఎస్పీ యోగేశ్‌గౌతమ్

అధికారులతో మట్లాడుతున్న ఎస్పీ యోగేశ్‌గౌతమ్

నారాయణపేట, సెప్టెంబర్ 9: ప్రజావాణిలో ప్రజలు అందించిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశించారు. సోమవారం ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో మొత్తం 8 ఫిర్యాదులు వచ్చాయి. బాధితులతో నేరుగా ఫిర్యాదులను స్వీకరించారు. ఫిర్యాదులను చట్ట ప్రకారం పరిశీలించి పరిష్కరించాలని సీఐ, ఎస్సైలకు ఫోన్‌లో ఆదేశించారు. భూములకు సంబంధించిన ఫిర్యాదులను కోర్టులో పరిష్కరించుకోవాలని సూచించారు.

సంతోషంగా జరుపుకోవాలి..

జిల్లాలోని ప్రజలంతా వినాయక చవితి ఉత్సవాలను సంతోషంగా జరుపుకోవాలని ఎస్పీ యోగేష్ గౌతమ్ అన్నారు. పట్టణంలోని పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో ప్రతిష్ఠించిన వినాయక మండపం వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. జిల్లాలో మొత్తం 1,474 విగ్రహాలను ప్రతిష్ఠించారని, వాటికి జియో ట్యాగింగ్ చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో ఎలాంటి సమస్యలు ఉన్నా డయల్ 100, కంట్రోల్ రూం నెంబర్ 9712670399కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో డీఎస్పీ లింగయ్య, సీఐలు శంకర్, రాంలాల్, ఆర్ఐ నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

శోభాయాత్ర రూట్ పరిశీలన..

కోస్గి, సెప్టెంబర్ 9: గణేశ్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలోని శోభాయాత్ర నిర్వహించే రూట్‌ను సోమవారం ఎస్పీ యోగేశ్ గౌతమ్ రెవెన్యూ అధికారులతో కలిసి పరిశీలించారు. కోస్గి శివాజీ చౌరస్తా, రామాయలయం, మున్సిపల్ ఆఫీస్, మున్నూర్ వీధి, సయ్యద్ పహాడ్, సర్గఖాన్‌పేట్‌లోని దండం చెరువు వరకు రూట్ ను పరిశీలించి చెరువు వద్ద బారికేడ్స్, క్రేన్స్, లైటింగ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అనంతరం పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన గణేశ్ విగ్రహానికి పూజలు చేశారు. కార్యక్రమంలో సీఐ దస్రునాయక్, ఎస్సై బాల వెంకటరమణ, మున్సిపల్ చైర్మన్ అర్ణపూర్ణ హరి తదితరులు పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉండాలి

మక్తల్, సెప్టెంబర్ 9: వినాయక మండపాల వద్ద నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాలని నారాయణపేట డీఎస్పీ లింగయ్య సూచించారు. సోమవారం మక్తల్‌లోని ఆజాద్ నగర్, గాంధీచౌక్, షరీఫా మజీద్, నూరు మజీద్, జామియా మజీదు, ప్రధాన కేంద్రాల వద్ద ఏర్పాటుచేసిన మండపాల తోపాటు నిమజ్జనం చేసే మినీ ట్యాంక్ బండ్‌ను సీఐ చంద్రశేఖర్ కలిసి డీఎస్పీ పరిశీలించారు.

'భగీరథ' పైపులైన్‌లో పావురాల కళేబరాలు

సత్యవార్‌లో మిషన్ భగీరథ పైప్‌లైన్‌లో తేలిన పావురాల కళేబరాలు

మక్తల్, సెప్టెంబర్ 9: మండలంలోని సత్యవార్‌లో ఇంటింటికీ తాగునీటిని అందించే మిషన్ భగీరథ పైప్‌లైన్‌లో పావురాల కళేబరాలు బయటపడడంతో గ్రామస్తులు భయభ్రాంతులకు గురవుతున్నారు. రెండురోజుల నుంచి గ్రామంలో నీటిసరఫరా రాలేదని గ్రామస్తులు అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పంచాయతీ కార్యదర్శి సోమవారం ఉదయం గ్రామంలో ఒక చోట పైప్‌లైన్ కట్‌చేసి చూడగా.. అందులో కుళ్లి పోయిన పావురాల కళేబరాలు బయటపడడంతో గ్రామస్తులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. తాగునీరు సరఫరా అవుతున్న పైప్‌లైన్‌లో చనిపోయిన పావురాలు రావడంతో అధికారుల నిర్లక్ష్యమే ఇందుకు నిదర్శనమని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై పంచాయతీ కార్యదర్శి లక్ష్మయ్యను వివరణ కోరగా.. గ్రామంలో రెండు ట్యాంకుల నుంచి పైప్‌లైన్ ఉందని, పావురాలు ఇదివరకే ఉన్న పాత పైప్‌లైన్‌లో వచ్చాయని తెలిపారు. ఆ పైప్‌లైన్ మూసి వేసి నూతనంగా ఏర్పాటు చేసిన పైప్‌లైన్ ద్వారా తాగునీటిని సరఫరా చేస్తామని తెలిపారు. మిషన్ భగీరథ పైప్‌లైన్‌లో పావురాల కళేబరాలు ఎలా వచ్చాయనే విషయంపై ఆరా తీసి అధికారులకు తెలియజేస్తానని తెలిపారు.

SHRIRAM Finance **వాహనములు అమ్మబడును**

SNo.	VEHICLE NO.	VEHICLE DESCRIPTION	MODEL
1.	TS06EH8153	CIVIMEC MOBILE CONCRETE MIXER MCM2	2015

పై వాహనము తేదీ: 10-09-2024 నాడు వేలం వేయబడును
అడ్రస్: భూత్పూర్ ఆటో మాల్ యార్డ్, మహబూబ్‌నగర్
శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్
Door No. 1-5-107/4/2, 2nd Floor, న్యూటౌన్, మహబూబ్‌నగర్
V. Megha Reddy. 9908136553 Ziauddin Mohd 9949237303

రేషన్ దుకాణాల పరిధి విస్తరించాలి

ధన్వాడ, సెప్టెంబర్ 9: చౌకధర దుకాణాల పరిధి విస్తరించి నిరుపేదలను ఆదుకోవాలని బీఆర్ఎస్ మండల నాయకుడు శ్రీనివాస్‌గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED
★ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్దులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం, జీతం 16 K to 18K, ఏజెంట్ కమిషన్ 6K Ph: 9640258899/9640468899.
NT-331762

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/- Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

ప్రజా సమస్యలు పరిష్కరించాలి

- కలెక్టర్ విజయేందిర బోయి

కాళోజీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కలెక్టర్ విజయేందిర బోయి, అదనపు కలెక్టర్లు

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, సెప్టెంబర్ 9 : కలెక్టర్ విజయేందిర బోయి సోమవారం సంబంధిత శాఖల వారీగా డెస్క్-1, డెస్క్-2 అంటూ నేరుగా ఆయా శాఖల అధికారులు స్వీకరించడంతోపాటు పరిష్కరించి నివేదికలు అందించేలా కొత్త విధానానికి శ్రీకారం చుట్టారు. అనేక పర్యాయాలు తిరిగినా పరిష్కారం కానటువంటి, ప్రత్యేక సందర్భాల్లో మాత్రమే ప్రజలు నేరుగా కలెక్టర్‌ను కలిసేలా చర్యలు చేపట్టారు. అంతకుముందు కాళోజీ చిత్రపటానికి కలెక్టర్, అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మహబూబ్‌నగర్‌లోని 17వ వార్డు పరిధిలో గల ఎర్రవల్లి తండాకు రోడ్డు సౌకర్యం లేకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, సమస్య పరిష్కరించాలని తండావాసులు కోరారు. నా భర్త చనిపోయాడని, ఆయన పేరిట ఉన్న భూమిని నాకు విరాసత్ చేయాలని రాజాపూర్ మండలం ఉడిత్యాలకు చెందిన శ్యామలమ్మ వినతిపత్రం అందజేశారు. మహబూబ్‌నగర్‌లోని రాజేంద్రనగర్, ప్రేమ్‌నగర్, మోతినగర్ మధ్యలో ఉన్న గాండ్లోని చెరువును ఇరిగేషన్ శాఖ అధికారులు పట్టించుకోకపోవడంతో మట్టితో పూడుకు పోయింది. దీంతో మోతినగర్, తిమ్మసానిపల్లి, దొడ్డలోనిపల్లి, సత్యమన్నకాలనీలు నీటమునిగి ప్రజలకు ఇబ్బంది కరంగా మారుతున్నాయి. వెంటనే ఈ చెరువును పూడిక తీయించి దారిని ఏర్పాటు చేయాలని వెంకటస్వామి అనే వ్యక్తి ఫిర్యాదు చేశాడు. పట్టాదారు పాస్‌పుస్తకం ఇప్పించాలని గండీడ్ మండలం జిన్నారానికి చెందిన వెంకటయ్య అధికారులకు మొరపెట్టుకున్నాడు. ఏనుగొండ రెవెన్యూ వార్డు పరిధిలోని సర్వే నెంబరు 457, 458, 459లో కచ్చా లే అవుట్ 5శాతం స్థలాన్ని గతంలో స్థానికులు పార్కుగా వినియోగించుకోవాలని నిర్ణయించారు. ఇప్పుడు కొందరు ఓ సంఘం పేరుతో దాన్ని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని స్థానికులు అధికారులకు ఫిర్యాదు చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ వ్యయప్రయాసాల కోర్చి వచ్చిన ప్రజా సమస్యలపై నిర్లక్ష్యం చేయకుండా పరిష్కరించాలన్నారు.

భక్తులకు అన్నదానం..

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, సెప్టెంబరు 9: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ అధికారుల భవన సముదాయంలో ప్రతిష్ఠించిన గణనాథుడి మండపం వద్ద సోమవారం నాల్గో తరగతి ఉద్యోగుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు నరేందర్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కలెక్టర్ విజయేందిర బోయి హాజరై వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అన్నదానం చేశారు.

ఊరకుంట చెరువును పరిశీలించిన కలెక్టర్..

భూత్పూర్, సెప్టెంబర్ 9 : పట్టణంలోని జాతీయ రహదారి పక్కనే ఉన్న ఊరకుంట చెరువు తూం వద్ద గండిపడింది. రైతులు గండిని పూడ్చగా, సోమవారం కలెక్టర్ విజయేందిర బోయి పరిశీలించారు. అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

తెలంగాణ ధిక్కార స్వరం కాళోజీ

పాలమూరు యూనివర్సిటీలో కాళోజీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న అధ్యాపకులు

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, సెప్టెంబర్ 9 : తెలంగాణ ధిక్కార స్వరం కాళోజీ అని పాలమూరు విశ్వవిద్యాలయం పీజీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ మనెమోని కృష్ణయ్య కొనియాడారు. కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా భారతీయ భాషా సంస్థ, ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం ఆధ్వర్యంలో సోమవారం నెల్లూరులో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర భాషా దినోత్సవం-జాతీయ సదస్సుకు పీయూ తెలుగు శాఖ అధ్యాపకులు మనెమోని కృష్ణయ్య హాజరై 'తెలంగాణ ఉద్యమ కవిత్వం-కాళోజీ పాత్ర' అంశంపై సుదీర్ఘంగా ప్రసంగించారు. కాగా, పాలమూరు విశ్వవిద్యాలయంలో, విద్యుత్ భవన్‌లో కాళోజీ జయంతి వేడుకలు నిర్వహించారు.

ఆదర్శప్రాయుడు..

నారాయణపేట టౌన్, సెప్టెంబర్ 9: కాళోజి జీవితం అందరికీ ఆదర్శమని మైనార్టీ గురుకుల పాఠశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ అబ్దుల్ అలీం పేర్కొన్నారు. కాళోజీ నారాయణరావు జయంతి, తెలంగాణ మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని మైనార్టీ గురుకుల పాఠశాలలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం హరీశ్‌బాబు, శివకుమార్, నారాయణ, ఖాజా మైనొద్దీన్, కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సమాజానికి స్ఫూర్తిదాయకం..

బాలానగర్, సెప్టెంబర్ 9 : ప్రజల పక్షాన నిలిచిన మానవతావాది కాళోజీ నారాయణరావు అందరికీ స్ఫూర్తి అని ఇన్‌చార్జి ఎంపీడీవో విజయకుమారి, సూపరింటెండెంట్ రాజశేఖర్, శ్రీనివాసరావు అన్నారు. సోమవారం కాళోజీ నారాయణరావు జయంతిని మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలంగాణ ఉద్యమంలో కాళోజీ సేవలను కొనియాడారు.

నవాబ్‌పేటలో..

నవాబ్‌పేట, సెప్టెంబర్ 9 : మండల కేంద్రంలోని తాసీల్దార్ కార్యాలయ ఆవరణలో రెవెన్యూ అధికారులు, సిబ్బంది కాళోజీ జయంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. కాళోజీ చిత్రపటానికి తాసీల్దార్ నాన్యానాయక్, సిబ్బంది పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయబ్ తాసీల్దార్ గాయత్రి, ఆర్‌ఐలు కిరణ్‌కుమార్, గాయత్రి, సిబ్బంది బుచ్చయ్య, సత్యం తదితరులు పాల్గొన్నారు.

జడ్చర్లలో..

జడ్చర్ల, సెప్టెంబర్ 9 : స్వాతంత్ర సమరయోధుడు, తెలంగాణ ఉద్యమకారుడు కాళోజీ నారాయణరావు జయంతిని సోమవారం జడ్చర్లలో ఘనంగా నిర్వహించారు. హరిజనవాడ ఉన్నత పాఠశాలలో కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. విద్యార్థులకు ఉపన్యాస పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు.

దామరగిద్ద మండలంలో..

దామరగిద్ద, సెప్టెంబర్ 9: మండల కేంద్రంలోని జూనియర్ కళాశాల, జెడ్పీ హెచ్ఎస్‌లో తెలంగాణ భాషా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జూనియర్ కళాశాలలో ప్రజాకవి కాళోజి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రత్యేక దినంగా భావించి ప్రిన్సిపాల్ ఆనంద్ విద్యార్థుల హాజరును ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం అశోక్, ఉపాధ్యాయులు శంభులింగం, విద్యార్థులు పాల్గొన్నారు.

తెలంగాణ మాతృభాషా దినోత్సవం

మక్తల్, సెప్టెంబర్ 9: పట్టణంలోని జెడ్పీ హెచ్ఎస్‌లో సోమవారం తెలంగాణ మాతృభాషా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు అక్షర వృక్షాన్ని వేశారు. తెలుగు పండిట్ కృష్ణవేణి మాట్లాడుతూ.. తెలంగాణ భాషా దినోత్సవం సందర్భంగా మాతృభాషా గురించి ప్రతివిద్యార్థికి తెలుపడంతోపాటు ఒక్కో విద్యార్థి పదిమందికి తెలుగు భాష గురించి విస్తరింపజేయాలనే విద్యార్థులతో అక్షర వృక్షాన్ని వేయించినట్లు పేర్కొన్నారు. అనంతం విద్యార్థినులు నిర్వహించిన కోలాటం, సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఉపాధ్యాయులు లక్ష్మణ్, మా కుమారి తోపాటు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మక్తల్ జెడ్పీహెచ్ఎస్‌లో అక్షర వృక్షాన్ని వేసిన విద్యార్థులు

నవాబ్‌పేటలో నివాళులర్పిస్తున్న అధికారులు

మట్టి గణపతులను పూజిద్దాం

మట్టి గణపతి వద్ద వాగ్దేవి కళాశాల కరస్పాండెంట్ విజేత వెంకట్‌రెడ్డి, అధ్యాపకులు

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, సెప్టెంబర్ 9: మట్టి వినాయకుడిని పూజించి పర్యావరణాన్ని కాపాడుకుందామని వాగ్దేవి జూనియర్ కళాశాల కరస్పాండెంట్ విజేత వెంకట్ రెడ్డిఅన్నారు. జిల్లా కేంద్రంలోని వాగ్దేవి కళాశాలలో ఏర్పాటు చేసిన మట్టి గణపతికి సోమవారం విద్యార్థులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు.

గణనాథుడికి ప్రత్యేక పూజలు

మూసాపేట(అడ్డాకుల)/భూత్పూర్, సెప్టెంబర్ 9 : మూసాపేట, భూత్పూర్ మండల కేంద్రంతోపాటు పలు గ్రామాల్లో గణనాథుడికి భక్తులు సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నిర్వాహకులు అన్నదానం చేపట్టారు.

నాగసాల చెరువును పరిశీలించిన అధికారులు

జడ్చర్ల, సెప్టెంబర్ 9 : వినాయక విగ్రహాల నిమజ్జనం కోసం సోమవారం అధిరారులు నాగసాల సమీపంలోని చెరువును పరిశీలించారు. మున్సిపల్ కమిషనర్ రాజయ్య, సీఐ ఆదిరెడ్డి, కౌన్సిలర్ నవనీత కొండల్, ఎస్సై శివానందంగౌడ్ చెరువును పరిశీలించి అందుకు కావాల్సిన ఏర్పాట్లపై చర్చించారు.

నిందితుల రిమాండ్

బాలానగర్, సెప్టెంబర్ 9 : బాలానగర్ సమీపంలోని అమ్మపల్లి లక్ష్మీనారాయణస్వామి ఆలయంలో ఆదివారం గుప్తనిధుల కోసం తవ్వకాలకు యత్నించిన 11మంది నిందితులను సోమవారం రిమాండ్‌కు తరలించినట్లు జడ్చర్ల రూరల్ సీఐ నాగార్జున గౌడ్, ఎస్సై తిరుపాజీ తెలిపారు. నిందితులు కొందుర్గుకు చెందిన కొమరయ్య, చత్తీస్‌ఘడ్‌కు చెందిన ధనిరామ్, అజిత్ సాహు, తిలక్‌రాజ్, కమలేశ్‌కుమార్ వర్మ, బసంత్‌కుమార్ బఘేల్, మహ్మద్‌ఇక్బాల్, లోకేశ్‌కుమార్, రాజేశ్‌లిఖీ, గోపేండ్ ప్రసాద్ సాహూ, సయ్యద్ ముఖ్తల్‌ను రిమాండ్‌కు తరలించినట్లు వెల్లడించారు.

చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

- మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి
- మక్తల్ మినీస్టేడియం గ్రౌండ్‌లో సైక్లింగ్ పోటీలు ప్రారంభం

మక్తల్ మినీ స్టేడియం గ్రౌండ్‌లో సైక్లింగ్ పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

మక్తల్, సెప్టెంబర్ 9: బాల బాలికలు చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్ లభిస్తుందని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పేర్కొన్నారు. నారాయణపేట జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా ప్రధాన కార్యదర్శి విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయుడు గోపాలం అధ్యక్షతన సోమవారం నిర్వహించిన జిల్లా స్థాయి సైక్లింగ్ పోటీలను ఎమ్మెల్యే హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మక్తల్ ప్రాంతంలో వ్యాయామ ఉపాధ్యాయుడిగా పదేండ్ల కిందటే ఉద్యోగ విరమణ పొందినప్పటికీ.. మక్తల్ ప్రాంతంలోని క్రీడాకారులు రాష్ట్ర, జాతీయస్థాయికి వెళ్లే విధంగా తీర్చిదిద్దుతున్న గోపాలం తీరు అభినందనీయమన్నారు. జిల్లాలోని మహిళలు, బాల బాలికలకు జిల్లా స్థాయి సైక్లింగ్ పోటీలు నిర్వహించడం సంతోషకరమైన విషయమని, ఈ పోటీల్లో గెలు పొందిన వారిని ఈనెల 14నుంచి 15వరకు నిజామాబాద్‌లో నిర్వహించే ఇండియా సౌజన్య పోటీలకు పంపేందుకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర, జాతీయ స్థాయిలో బాల బాలికలు ప్రతిభ కనబరిచి మక్తల్ పేరు నిలబెట్టాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.

బాధితులను ఆదుకుంటాం

ఇటీవల కురిసిన వర్షాల కారణంగా మట్టి ఇండ్లు పడి పోయిన ప్రతిఒక్కరినీ ప్రభుత్వపరంగా ఆదుకుంటామని ఎమ్మెల్యే వాకటి శ్రీహరి అన్నారు. నర్వ మండల కేంద్రంలో సోమవారం ఉదయం ఎమ్మెల్యే పర్యటించి భారీ వర్షాలకు నేల మట్టమైన ఇండ్లను పరిశీలించి బాధితులకు భరోసాను కల్పించారు. ఇండ్లు కోల్పోయిన వారి వివరాలను సేకరించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతోపాటు వారికి తగిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటానని బాధితులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పీడీలు రాజేశ్వరి, వర్ధన్ రెడ్డి, స్వరూప, వ్యాయామ ఉపాధ్యాయులు రమేశ్‌కుమార్, అమ్రేశ్, దామోదర్, రఘు, మధు పాల్గొన్నారు.

దివ్యాంగులకు పరికరాలు అందజేస్తాం

మక్తల్, సెప్టెంబర్ 9: దివ్యాంగులకు అవసరమైన పరికరాలను ఉచితంగా పంపిణీ చేసేందుకు చర్యలు చేపడుతామని నారాయణపేట కలెక్టర్ సిక్తా పట్నాయక్ పేర్కొన్నారు. సోమవారం టీడ బ్ల్యూవో, అలింకో స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నర్వ మండల కేంద్రంలోని రైతువేదికలో ఏర్పాటు చేసిన దివ్యాంగుల సహాయ ఉపకరణాల ఎంపిక శిబిరాన్ని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరితో కలిసి కలెక్టర్ ప్రారంభించారు.

సర్టిఫికెట్లు మంజూరు చేయాలి..

నారాయణపేట టౌన్, సెప్టెంబర్ 9: అర్హులైన దివ్యాంగులకు పరీక్షలు నిర్వహించి సర్టిఫికెట్లు మంజూరు చేయాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో సదరం క్యాంప్ నిర్వహణపై సమీక్షించారు. ఈనెల 10వ తేదీ నుంచి ప్రతి బుధ, శుక్రవారాల్లో క్యాంపులు నిర్వహించాలన్నారు. మెడికల్ కళాశాలకు చెందిన ఇద్దరు వైద్యులు సదరం సర్టిఫికెట్లు మంజూరు చేయాలన్నారు.

ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇవ్వాలి..

ప్రజావాణి ఫిర్యాదులకు ప్రాధాన్యతనిచ్చి సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో ప్రజావాణిలో మొత్తం 47 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు.

గడువులోపు అనుమతులివ్వాలి..

టీజీ ఐపాస్‌లో దరఖాస్తులకు నిర్ణీత గడువులోగా అనుమతులు ఇవ్వాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన టీజీ ఐపాస్ సమావేశంలో ఆమె మాట్లాడారు. పరిశ్రమల శాఖ జీఎం మహేశ్వర్ మాట్లాడుతూ.. టీజీ ఐపాస్ కింద 58 అనుమతులు రాగా.. 45 అనుమతులు మంజూరు అయ్యాయని, మిగతావి ప్రాసెస్‌లో ఉన్నాయన్నారు.

బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

దేవరకద్ర, సెప్టెంబర్ 9 : మండలంలోని బస్వాయిపల్లికి చెందిన గుడిపల్లి శ్రీనివాస్‌రెడ్డి(32) గుండెపోటుతో సోమవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. సహకార సంఘం అధ్యక్షుడు డోకూర్ నరేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు జెట్టి నర్సింహా రెడ్డి, నాయకులు శ్రీకాంత్ యాదవ్, శ్రీనివాసులు, ఎండీ ఖదీర్‌పాషా, తిరుపతయ్య తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపిక

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

జడ్చర్ల, సెప్టెంబర్ 9 : రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ హ్యాండ్‌బాల్ పోటీలకు జడ్చర్ల మండలంలోని కోడ్గల్ ఉన్నత పాఠశాలకు చెందిన 8మంది విద్యార్థులు ఎంపికైనట్లు హెచ్ఎం శ్రీనివాసులు సోమవారం తెలిపారు. ఎంపికైన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు. ఈనెల 14, 15 తేదీల్లో వరంగల్‌లోని హన్మకొండ నెహ్రూ స్టేడియంలో నిర్వహిస్తున్న పోటీల్లో వీరు పాల్గొంటారని ఫిజికల్ డైరెక్టర్ రవికుమార్ నాయక్, అశోక్ తెలిపారు. అనంతరం విద్యార్థులకు విశ్రాంత ఉపాధ్యాయుడు చంద్రా రెడ్డిరూ.15వేలతో క్రీడా దుస్తులు పంపిణీ చేశారు.

గెలుపొందిన జట్లకు బహుమతుల ప్రదానం

మహ్మదాబాద్, సెప్టెంబర్ 9 : మండల స్థాయి అండర్-17, అండర్-14 బాలుర, బాలికల కబడ్డీ పోటీల్లో గెలుపొందిన జట్లకు సోమవారం బహుమతులు ప్రదానం చేశారు. మండలంలోని నంచర్ల ఉన్నత పాఠశాలలో ఎస్‌జీఎఫ్ మండల స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించగా, అండర్-17 బాలుర విభాగంలో జెడ్పీహెచ్ఎస్ నంచర్ల విద్యార్థులు ప్రథమ స్థానం, ఏటీఆర్ పాఠశాల రెండో స్థానంలో గెలుపొందారు. బాలికల విభాగంలో నంచర్ల గురుకుల విద్యార్థులు మొదటి స్థానం, కేజీబీవీ మహ్మదాబాద్ రెండో స్థానంలో గెలుపొందారు. అండర్-14 బాలుర విభాగంలో జెడ్పీ హెచ్ఎస్ మహ్మదాబాద్ మొదటి స్థానం, నంచర్ల బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు రెండో స్థానం సాధించారు. బాలికల విభాగంలో కేజీబీవీ మొదటి స్థానం, నంచర్ల రెండో స్థానంలో గెలుపొందారు. గెలుపొందిన జట్లకు పీడీలు శ్రీనివాస్‌రెడ్డి, అహ్మద్ బిన్ అబ్దుల్ బహుమతులు ప్రదానం చేశారు.

విద్యార్థులకు ప్రశంసా పత్రాలు

ధన్వాడ, సెప్టెంబర్ 9: మహబూబ్‌గర్ జిల్లా కేంద్రంలో ఈనెల 8న నిర్వహించిన యోగాసన క్రీడా పోటీల్లో ధన్వాడకు చెందిన నలుగురు విద్యార్థులు ప్రతిభ చూపి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని బాలుర ఉన్నత పాఠశాల హెచ్ఎం నర్సింహయ్యాచారి, పీడీ నెల్సన్ తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం ఎస్సై రమేశ్‌తో కలిసి విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. అనంతరం హెచ్ఎం మాట్లాడుతూ.. బాలుర పాఠశాలకు దివ్యభారతి, పల్లవి, గౌతమి, చైతన్య విద్యామందిర్‌కు చెందిన భవిష్య డిసెంబర్‌లో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రామచంద్రయ్య, గోవర్ధన్ గౌడ్, ఉమేశ్‌కుమార్, రమణ, శ్రీనివాసులు, పతంజలి యోగా సమితి శిక్షకులు శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

పెసర్లు@రూ. 8,646

నారాయణపేట టౌన్, సెప్టెంబర్ 9: పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో సోమవారం 118 క్వింటాళ్ల పెసర్లు విక్రయానికి రాగా క్వింటాకు గరిష్ఠంగా రూ.8,646, కనిష్ఠంగా 4,309 ధర పలికింది. అదేవిధంగా 7 క్వింటాళ్ల అలసందలు విక్రయానికి రాగా క్వింటాకు గరిష్ఠంగా రూ.6,539, కనిష్ఠంగా రూ.5,012 ధర పలికింది. 2 క్వింటాళ్ల వేరుశనగ విక్రయానికి రాగా క్వింటాకు రూ. 6,029 ధర పలికింది. 4 క్వింటాళ్ల మినుములు రాగా, గరిష్ఠంగా రూ.5,111, కనిష్ఠంగా రూ.5,011 ధర పలికినట్లు యార్డు సూపర్ వైజర్ లక్ష్మణ్ తెలిపారు.

'ప్రజలను హడాలెత్తిస్తున్న రేవంత్ సర్కారు'

మరికల్, సెప్టెంబర్ 9: హైదరాబాద్‌లో సామాన్య ప్రజలను హడాలెత్తేచ్చేందుకు రేవంత్ సర్కారు సిద్ధమైందని బీఎస్పీ పేట జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ అన్నారు. సోమవారం ఆయన మార్కెట్‌లో విలేకరులతో మాట్లాడారు. హైడ్రా పేరుతో రేవంత్ సర్కారు పేదల పొట్ట కొడుతుందని, ఆరుగాలం కష్టపడి నిర్మించుకున్న ఇండ్లను కూలగొడితే వాళ్ల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. తన సొంత సోదరుడి ఇల్లుకు కూడా నోటీసులు ఇచ్చినప్పటికీ నేటివరకు హైడ్రా కన్ను అటువైపు ఎందుకు పడలేదని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డికి దమ్ముంటే 2వేల ఎకరాల్లో నిర్మించిన రామోజీ ఫిలిం సిటీని వెంటనే నేలమట్టం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డీఎస్పీ నాయకులు నర్సింహులు, అజయ్‌కుమార్, అశోక్ తదితరులు ఉన్నారు,

317 జీవో సమస్యను పరిష్కరించాలి

మరికల్, సెప్టెంబర్ 9: ప్రభుత్వం ఉపాధ్యాయులకు ఇచ్చినమాట ప్రకారం 317 జీవో సమస్యను పరిష్కరించాలని పీఆర్టీయూ టీఎస్ పేట జిల్లా ప్రధాన కార్యదర్శి జనార్దన్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని జిల్లా పరిషత్ పాఠశాలతోపాటు కన్మనూర్ ఉర్దూ మీడియం సీపీఎస్‌లో నిర్వహించిన పీఆర్టీయూ టీఎస్ అభ్యర్థుల నమోదులో పాల్గొని మాట్లాడారు. ఉపాధ్యాయులకు పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏలను విడుదల చేయడంతో పాటు పీఆర్సీ ప్రకటించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ప్రకటించిన విధంగా వెంటనే సీపీఎస్ రద్దుచేసి ఈహెచ్ఎస్ అమలు చేయాలన్నారు.

ఆర్టీసీ సేవలపై వినూత్న ప్రచారం

మగనూర్, సెప్టెంబర్ 9: మండల కేంద్రంలో తెలంగాణ ఆర్టీసీ సంస్థ చేపడుతున్న పలు పథకాలపై వినూత్న ప్రచారం చేస్తున్నారు. విలేజ్ బస్ ఆఫీసర్ చాంద్‌పాషా సోమవారం మండల కేంద్రంలో మెయిన్ రోడ్డుపై ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద ఆర్టీసీ సేవలకు సంబంధించిన ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు.

పంట నష్టపరిహారం అందజేయాలి

నారాయణపేట/ఊట్కూరు, సెప్టెంబర్ 9: వారం రోజులుగా పేట మండలంలో కురిసిన అధిక వర్షాలకు నష్ట పోయిన రైతుల పంట పొలాలను రెవెన్యూ, వ్యవసాయశాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి నష్ట పరిహారం అందించాలని ఏఐకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి యాదగిరి, ఉపాధ్యక్షుడు చెన్నా రెడ్డి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ప్రశాంత్, ఉపాధ్యక్షుడు వెంకట్రాములు డిమాండ్ చేశారు. సోమవారం ఏఐకేఎస్ ఆధ్వర్యంలో వ్యవసాయశాఖ కార్యాలయంలో అధికారిణి(ఏడీ) హైమావతి, తాసీల్దార్ అమరేంద్రకృష్ణకు వినతి పత్రాలు సమర్పించారు. అలాగే ఏఐకేఎస్ ఆధ్వర్యంలో ఊట్కూరు తాసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా తాసీల్దార్ రవి, ఏవో గణేశ్‌రెడ్డికి వినతి పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో నాయకులు సలీం, వెంకట్‌రెడ్డి, చంద్రాములు పాల్గొన్నారు.

నేరడుగంలో నీటి ఊటల పరిశీలన

మాగనూరు, సెప్టెంబర్ 9: మండలంలోని నేరడగంలోని ఇండ్లల్లో పుట్టుకొస్తున్న నీటి ఊటలను ఆర్ఐ శ్రీశైలం సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన ఊట్కూర్ సాబెన్న ఇంటిని పరిశీలించారు. ఆర్ఐ మాట్లాడుతూ.. సంగంబండ రిజర్వాయర్‌ను ఆనుకొని ఉండడంతో వర్షాకాలం ఇండ్లలో నీటి ఊటలు ఏర్పడి గోడలు మెత్తబడి కూలి పోతున్నాయని పేర్కొన్నారు. నీటి ఊటల కారణంగా ఇండ్లల్లో ఉండ కూడదని నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. ఈ విషయంపై ఉన్నతాధికారులకు నివేదిస్తామని తెలిపారు.